RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 46 ఆదివారం 28 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు కూడా అవసరం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏటీసీ ట్రైనింగ్ తో జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షల వేతనం తీసుకునే వారు ఉన్నారు
- సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని వ్యాఖ్య
- రూ. 2,400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు చేశామని, ఒక్కో కేంద్రంలో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు



కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని భావించరాదని, ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షల వేతనం పొందుతున్న వారు ఉన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మల్లేపల్లి ఐటీసీ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2034 నాటికి తెలంగాణ - మిగతా 2 లో

## వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేయబోరు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్య

బీఆర్ఎస్‌లో చేరిన కొడంగల్‌కు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు

సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారని వ్యాఖ్య

కొడంగల్‌కు రేవంత్ రెడ్డి చక్రవర్తి ఏమీ కాదన్న కేటీఆర్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేయరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై ఆగ్రహంతో ఉన్నారని వ్యాఖ్యానించారు.

- మిగతా 2 లో

## నీట మునిగిన హైదరాబాద్!



డ్రోన్ల ద్వారా ఆహార పంపిణీ

నగరంలో మూసీ నది ఉగ్రరూపం


చాదర్‌ఘాట్, పురానాపూల్, ఎంజీబీఎస్, మూసారాంబాగ్ ప్రాంతాలను ముంచెత్తిన వరద

సహాయక చర్యల్లో హైడ్రా, రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్

భారీ వర్షాలతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నుండి నీటిని విడుదల చేస్తుండటంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు నీట

- మిగతా 2 లో

## కృష్ణా, గోదావరికి పోటెత్తిన వరద




మొదటి ప్రమాద హెచ్చరిక చేరువలో ప్రకాశం, ధవళేశ్వరం బ్యారేజిలు

ధవళేశ్వరం వద్ద 9.88 లక్షల క్యూసెక్కుల ప్రవాహం


ప్రకాశం బ్యారేజీకి 3.74 లక్షల క్యూసెక్కుల వరద

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

మరింత పెరగనున్న వరద ఉద్ధృతి

## దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ప్రారంభించిన ప్రధాని మోదీ

- ఒడిశాలో లాంఛనంగా సేవలను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ
- టీసీఎస్, సీ-డాట్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి పూర్తి దేశీయంగా రూపకల్పన
- 26,700 మారుమూల గ్రామాలకు అందనున్న హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు
- సొంత టెలికాం టెక్నాలజీ కలిగిన ఐదో దేశంగా నిలిచిన భారత్
- త్వరలోనే ఈ నెట్‌వర్క్‌ను 5జీకి అప్‌గ్రేడ్ చేయనున్నట్లు వెల్లడి



ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక

- మిగతా 2 లో

## ఏపీ పర్యటనకు నరేంద్ర మోదీ



చంద్రబాబు, పవన్‌తో కర్నూలులో భారీ ర్యాలీ

అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్‌కు రానున్న ప్రధాని మోదీ

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన

శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోనున్న ప్రధాని

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. అక్టోబర్ 16వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటిస్తారు. తొలుత ఆయన శ్రీశైలం క్షేత్రానికి వెళ్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం

- మిగతా 2 లో

## అమరావతికి అంతర్జాతీయ లా వర్సిటీ



కీలక బిల్లులకు మండలి ఆమోదం

అమరావతిలో అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదం

వర్సిటీ కోసం 55 ఎకరాలు కేటాయించిన కూటమి ప్రభుత్వం

ఏపీ విద్యార్థులకు 25 శాతం సీట్లు రిజర్వ్ చేస్తూ నిర్ణయం

విదేశీ వర్సిటీల రాకను సులభతరం చేసేలా ప్రైవేటు వర్సిటీల చట్టంలో మార్పులు

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి లోకేశ్ వెల్లడి

మండలిలో మూడు కీలక విద్యా బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకున్న ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా రంగంలో కీలక ముందడుగు పడింది. రాజధాని అమరావతిలో అంతర్జాతీయ స్థాయి న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. దీనితో పాటు ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపనను సులభతరం చేసే సవరణ బిల్లులకు, మరికొన్ని మార్పులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ మూడు కీలక బిల్లులను మండలిలో - మిగతా 2 లో

## 2030 నాటికి 6జీ సేవలు

- టెక్నాలజీని ఎవరూ ఆపలేరు
- ఏపీ సీఎం చంద్రబాబు
- బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన సంస్థ
- దేశానికి బీఎస్ఎన్ఎల్ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్న సీఎం
- ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారారన్నారు
- ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు
- మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరించారు
- భార్య లేకుంటే భర్త, భర్త లేకుంటే భార్య ఉండగలరని ఫోన్ లేకపోతే ఎవరూ ఉండలేని పరిస్థితి ఏర్పడిందని సీఎం చంద్రబాబు చమత్కరించారు




బీఎస్ఎన్ఎల్ శక్తిమంతమైన వ్యవస్థగా మారిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రపంచంలోనే భారతీయులు శక్తిమంతంగా మారారన్నారు. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొవిడ్ సమయంలో వంద దేశాలకు వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత మోదీకే దక్కుతుందని పేర్కొన్నారు. మనం తయారు చేసిన వస్తువులను విదేశాలు వాడే పరిస్థితి తీసుకొచ్చామని వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ భార్య లేకుంటే భర్త, భర్త లేకుంటే భార్య ఉండగలరని ఫోన్ లేకపోతే ఎవరూ ఉండలేని పరిస్థితి ఏర్పడిందని చమత్కరించారు. ఒడిశాలోని జార్సుగూడ నుంచి ప్రధాని మోదీ బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్‌ను ప్రారంభించిన సందర్భంగా విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, సీడాట్ సీఈవో ఉపాధ్యాయ్, బీఎస్ఎన్ఎల్ డైరెక్టర్ వివేక్ బంజాల్ పాల్గొన్నారు.ప్రపంచంలోనే రెండో స్థానమన్న సీఎం: ఏడాదికి 300 మిలియన్ మొబైల్స్ తయారు చేసే స్థాయికి చేరామని, మొబైల్స్ తయారీలో ప్రపంచంలోనే రెండోస్థానంలో ఉన్నామని గుర్తు చేశారు. ఒక్క బీఎస్ఎన్ఎల్ వినియోగదారులే బిలియన్ దాటారని చెప్పారు. అప్పట్లో ప్రధాని వాజ్ పేయిను ఒప్పించి టెలికం సంస్కరణలపై 1997లో కమిటీ వేశామని ఆనాటి ముందుచూపే ఈనాడు టెలికాం రంగం ఇంత బలంగా తయారు కావడానికి కారణమని చెప్పారు. బీఎస్ఎన్ఎల్ సంస్థ

- మిగతా 2 లో

# సంపాదకీయం

## యాభై ఏళ్ల ఆదివాసీ ఉనికి పోరు



1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ధి కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చటంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ ప్రక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయి. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవడంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా బలపడుతున్నారు లంబాడాలు. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాలయాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. అక్కడితో ఆగక, ఆదివాసులనూ వారి సంస్కృతి సంప్రదాయాలనూ రక్షించడానికి భారత రాజ్యాంగంలో చేర్చబడిన ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలోనికి క్రమేణా ప్రవేశించి ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమిస్తున్నారు. గత కొన్నేళ్ళుగా ఆదివాసీ సంస్కృతిపై దాడి చేసే విధంగా సేవాలాల్, సంకీమాత, తుల్జాభవానీ, ధానూనాయక్ లాంటి పేర్లతో ప్రభుత్వాలను బెదిరించి ఆదివాసులకు చెందాల్సిన కేంద్ర, రాష్ట్ర నిధులను వాటి ఉత్సవాలకు నిర్లజ్జగా తరలిస్తున్నారు. ఉత్తర భారతదేశంలో అగ్రకులాల వారు నిర్వహించుకునే పండుగలను తమవిగా నిర్వహిస్తూ ఇక్కడి వారిని తప్పుదోవ పట్టిస్తున్నారు. యావత్ ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతర కమిటీలలో కూడా ప్రవేశించగలిగేంత నిర్ణయాత్మకశక్తిగా మారారు. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రంలోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు డిసెంబర్ 9, 2017న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. ఆ తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందంతో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదు. తెలంగాణ రాష్ట్రంలోనైనా ఆదివాసులు ఆత్మగౌరవంతో భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా అభివృద్ధి చెందుతారని ఆశపడితే, ఇక్కడా భంగపాటే ఎదురైంది. ఆదివాసులకు దక్కాల్సిన న్యాయమైన 4శాతం రిజర్వేషన్‌తో పాటు, 5వ షెడ్యూల్ చట్టాలను కఠినంగా అమలుచేసి ఆదివాసులను రక్షించాల్సిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఈ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు సమస్య తీవ్రతపై స్పందించకుండా కాలం గడుపుతున్నాయి. ఇదే కొనసాగి, రాబోయే కాలంలో మరికొన్ని సంచార కులాలు ఎస్టీ జాబితాలో చేరితే యావత్ ఆదివాసీ తెగల మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ఈ భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని డిసెంబర్ 9, 2025నాడు ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. అలాగే లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించుటకై సెప్టెంబర్ 28న జరిగే 'ఆదివాసీల ధర్మయుద్ధం మహాసభ'ను జయప్రదం చేయాలని సమస్త ఆదివాసీ ప్రజానీకానికి పిలుపునిస్తున్నాం.

# 2030 నాటికి 6జీ సేవలు




**మొదటిపేజీ తరువాయి** - మనుగడపై ఎన్నో అనుమానాలు పెట్టుకున్నారని ఇవాళ అవాంతరాలను అధిగమించి శక్తివంతమైన సంస్థగా మారిందని చెప్పారు. 2030 నాటికి 6జీ సేవలు: అంతేకాకుండా కోవిడ్ సమయంలో తీసుకువచ్చిన యూపీఐ డిజిటల్ పేమెంట్స్ విధానం ఇప్పుడు ఫ్రాన్స్, సింగపూర్ లాంటి దేశాల్లోనూ వాడుతున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం నాలెడ్జ్ ఎకానమీ దశలో ఉన్నామని ఏపీలో మొబైల్ ఫోన్ ద్వారా 735 పౌరసేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 22 లక్షల మంది స్వయం సహాయక మహిళలు ఉండగా 14.30 లక్షల పైచిలుకు డ్వాక్రా మహిళలు స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారని చెప్పారు. స్మార్ట్ ఫోన్ కారణంగా ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాలు పెరిగాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 2030 నాటికి 6జీ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా లక్ష 4జీ టవర్ సైట్లను బీఎస్ఎన్ఎల్ సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. మొత్తం 26,707 మారుమూల గ్రామాలను 4జీ టెక్నాలజీతో అనుసంధానించటం దేశప్రగతిలో కీలకమైన ముందడుగు అవుతుందన్నారు. 4జీ సేవలను దేశీయంగా తయారుచేసే అతితక్కువ దేశాల్లో భారత్ ఒకటిగా మారిందని చెప్పారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీలు ఇప్పుడు రియాలిటీలోకి వచ్చేశాయని 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ ను అందుబాటులోకి తెస్తామని చంద్రబాబు చెప్పారు. అనంతరం స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర, రాష్ట్రమంత్రులను బీఎస్ఎన్ఎల్ అధికారులు ఈ సందర్భంగా సత్కరించారు.

# అమరావతికి అంతర్జాతీయ లా వర్సిటీ



**మొదటిపేజీ తరువాయి** - ప్రవేశపెట్టగా, సభ వాటికి ఆమోద ముద్ర వేసింది. రాష్ట్రంలో న్యాయ విద్య, పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యంతో 'ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆఫ్ ద బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్' ఏర్పాటుకు సంబంధించిన బిల్లును మంత్రి లోకేశ్ సభ ముందుంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గవర్నర్ ప్రత్యేక చొరవతో ఈ ప్రతిష్ఠాత్మక సంస్థను రాష్ట్రానికి సాధించుకోగలిగాం" అని తెలిపారు. అమరావతిలో ఈ విశ్వవిద్యాలయం కోసం కూటమి ప్రభుత్వం 55 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, ఇందులో ఏపీ విద్యార్థులకు 25 శాతం సీట్లు రిజర్వ్ చేయనున్నట్లు ప్రకటించారు. వర్సిటీతో పాటు ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్లను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఇదే సమయంలో, కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు హామీని నిలబెట్టుకుంటామని, ఆ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని లోకేశ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో చేసిన కొన్ని సవరణలు అడ్డంకిగా మారాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. టాప్-100 గ్లోబల్ యూనివర్సిటీలతో జాయింట్ సర్టిఫికేషన్ డిగ్రీ ఉండాలనే నిబంధన యూజీసీ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉందని, దీనివల్ల కొత్త వర్సిటీల ఏర్పాటు కష్టతరంగా మారిందని అన్నారు. ఈ అడ్డంకిని తొలగించి, రాష్ట్రంలో ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో విశ్వవిద్యాలయాల ఏర్పాటును సులభతరం చేసేందుకే ఈ సవరణ బిల్లును తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు.

# దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ప్రారంభించిన ప్రధాని మోదీ



**మొదటిపేజీ తరువాయి** - మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌరశక్తితో పనిచేసే 97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది.

**భారత టెక్ దిగ్గజాల భాగస్వామ్యం**

ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీ-డాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు. ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామీణ భారత్‌కు డిజిటల్ వరం**

ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె. రవి మాట్లాడుతూ, "ఇది జాతి గర్వించదగ్గ చారిత్రాత్మక విజయం. టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, సీ-డాట్ భాగస్వామ్యంతో నిర్మించిన మా స్వదేశీ 4జీ నెట్‌వర్క్, ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి నిలువుటద్దం" అని అన్నారు. టీసీఎస్ సలహాదారు, తేజస్ నెట్‌వర్క్స్ ఛైర్మన్ ఎన్. గణపతి సుబ్రమణియం మాట్లాడుతూ, "సొంతంగా టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేసిన అతికొద్ది దేశాల సరసన భారత్‌ను నిలబెట్టడం మాకు గర్వకారణం. బీఎస్ఎన్ఎల్‌లో ఈ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వ్యవస్థీకృతం చేయడం దేశంలోని ప్రతి మూలకు శక్తివంతమైన డేటా, వాయిస్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లడంలో చరిత్రాత్మకమైనది" అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, 24 గంటల టెలిమెడిసిన్ వంటి సేవలు అందుబాటులోకి రావడానికి ఈ నెట్‌వర్క్ దోహదపడుతుంది. ప్రధాని మోదీ కలలు కన్న 'డిజిటల్ ఇండియా' లక్ష్య సాధనలో ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు కూడా అవసరం



**మొదటిపేజీ తరువాయి** - 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతోనే ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ఆటోమొబైల్ రంగంలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, కానీ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు యువతలో కొరవడ్డాయని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులు లభించడం లేదని పలు కంపెనీలు చెబుతున్నాయని అన్నారు. రూ. 2,400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు చేశామని, ఒక్కో కేంద్రంలో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న వారందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందే విద్యార్థులకు ప్రతి నెల రూ. 2 వేల స్టైఫండ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. నిరుద్యోగుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన భవిష్యత్తును మారుస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోజుల్లో సాంకేతిక నైపుణ్యం తప్పనిసరి అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే పట్టుబడటం దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. గంజాయికి బానిసలై విద్యార్థుల తల్లిదండ్రులకు బాధ కలిగించవద్దని హితవు పలికారు.

# కృష్ణా, గోదావరికి పోటెత్తిన వరద

**మొదటిపేజీ తరువాయి** - ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఏపీలో కృష్ణా, గోదావరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. రెండు నదుల్లోనూ వరద ప్రవాహం పోటెత్తడంతో ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీలు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరువవుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు నదీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఇప్పటికే 44.9 అడుగులకు చేరింది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద పరిస్థితిని అధికారులు నిశితంగా గమనిస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజీలోకి 9.88 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, అదే స్థాయిలో నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఈ ప్రవాహం 11 నుంచి 12 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు కృష్ణానది కూడా పరవళ్లు తొక్కుతోంది. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద 3.74 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో నమోదవుతోంది. రాబోయే గంటల్లో ఇది 4.5 నుంచి 5 లక్షల క్యూసెక్కులకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లోనూ అధికారులు అప్రమత్తత ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. నదీ పరివాహక, లోతట్టు ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. పొంగిపొర్లే వాగులు, కాలువలను దాటే ప్రయత్నం చేయవద్దని స్పష్టం చేశారు. ఏదైనా అత్యవసర సహాయం అవసరమైతే కంట్రోల్ రూమ్ నంబర్లు 112, 1070, 18004250101 ను సంప్రదించాలని తెలిపారు.

# ఏపీ పర్యటనకు నరేంద్ర మోదీ

**మొదటిపేజీ తరువాయి** - కర్నూలులో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లతో కలిసి రోడ్‌షో నిర్వహిస్తారు. జీఎస్టీ సంస్కరణల అంశంపై కూటమి నేతలు ముగ్గురూ కలిసి ఈ భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన సందర్భంగా రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఈ వివరాలను మంత్రి నారా లోకేశ్.. శాసనమండలి లాబీలో ఇతర మంత్రులు, ఎమ్మెల్సీలతో మాట్లాడుతూ ప్రస్తావించినట్లు సమాచారం. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ం

# వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేయబోరు



**మొదటిపేజీ తరువాయి** - కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలోని అన్ని మండ లాల్లో బీఆర్ఎస్ గెలవాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ రెడ్డి బంద్ చేస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువగా కొడంగల్ ప్రజలకే తెలుసని కేటీఆర్ అన్నారు. కొడంగల్‌కు రేవంత్ రెడ్డి చక్రవర్తి ఏమీ కాదని, ఆయనపై ప్రజలకు ఆగ్రహం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే కొడంగల్ నియోజకవర్గానికి తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారని విమర్శించారు. ఆయనకు కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డిలు రిబ్బన్ కట్ చేస్తున్నారని, అందుకే జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

# నీట మునిగిన హైదరాబాద్!



**మొదటిపేజీ తరువాయి** - మునిగాయి. చాదర్‌ఘాట్, పురానాపూల్, ఎంజీబీఎస్, మూసారాంబాగ్ తదితర ప్రాంతాలను వరద ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో అధికారులు డ్రోన్ల ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు అందిస్తున్నారు. హైడ్రా, రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.

**మంజీరా నదికి పోటెత్తుతున్న వరద**

సంగారెడ్డి, మెదక్ జిల్లాలను మంజీరా నది వరద వణికిస్తోంది. సింగూరు, మంజీరా బ్యారేజీల నుంచి మంజీరా నదికి భారీ వరద వస్తోంది. మంజీరా ఉగ్రరూపానికి ఏడుపాయల వనదుర్గా ఆలయం గత కొన్ని రోజులుగా వరద నీటిలోనే ఉంటోంది. వరద ధాటికి ఆలయం వద్ద ప్రసాదాల పంపిణీ షెడ్డు కొట్టుకుపోయింది. అమ్మవారి ఆలయానికి వచ్చే దారులన్నీ మూసివేశారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగింది. రైతులు, పశువుల కాపరులు, మత్స్యకారులు నది వైపు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు.

# అలా చేస్తే మీ వేతనంలో కట్ చేసి తల్లిదండ్రులకు ఇస్తాం



తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనంలో 10 శాతం వారికి చెల్లించేలా చట్టం తీసుకువస్తామని గ్రూప్-1కు ఎంపికైన ఉద్యోగులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో గ్రూప్-1 విజేతలకు ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గ్రూప్-1 పరీక్షలకు మూడు లక్షల మందికి పైగా పోటీ పడగా 562 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన ఉద్యోగులెవరూ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఒకవేళ తల్లిదండ్రులను పట్టించుకోని పక్షంలో వారి వేతనంలో 10 శాతం తల్లిదండ్రులకు అందేలా చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, తాను డబ్బులు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగాలు అమ్ముకున్నానని కొందరు దుష్ప్రచారం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుట్ర వెనుక కోచింగ్ సెంటర్ల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. పదేళ్ళు తెలంగాణ ప్రజలు అవకాశమిస్తే బీఆర్ఎస్ నేతలు విశ్వాసఘాతకులుగా మిగిలిపోయారని ఆయన విమర్శించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 28 - 09- 2025

# శ్రీశైలం గోసంరక్షణ నిధికి విజయవాడ భక్తుడి విరాళం



శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ నిధి పథకానికి విజయవాడకు చెందిన పి.బాలసుబ్రమణ్య శ్రీనివాస్ అనే భక్తుడు రూ.1,00116 విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకులు కె.అయ్యన్నకు అందజేశారు. శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణ నిధి పథకానికి విజయవాడకు చెందిన పి.బాలసుబ్రమణ్య శ్రీనివాస్ అనే భక్తుడు రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకులు కె.అయ్యన్నకు అందజేశారు. దేవస్థానం అధికారులు దాతకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాలు, తగు రశీదులు అందజేసి సత్కరించారు

## ముంచెత్తిన మూసీ వరద ఎంజీబీఎస్‌కు రావొద్దన్న ఆర్టీసీ ఎండీ సజ్జనార్



మూసీ నదికి భారీ వరద నేపథ్యంలో ఎంబీజీఎస్ ప్రాంగణంలోకి వరద నీరు చేరింది. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను టీజీఎస్‌ఆర్టీసీ తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నేపథ్యంలో ఎంజీబీఎస్‌కుఎవరూ రావద్దని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ వేదికగా ప్రయాణికులకు సూచించారు. పె మూసీ నదికి భారీ వరదనేపథ్యంలో ఎంబీజీఎస్ ప్రాంగణంలోకి వరద నీరు చేరింది. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను టీజీఎస్‌ఆర్టీసీ తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నేపథ్యంలో ఎంజీబీఎస్క ఎవరూ రావద్దని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని ఆర్టీసీ ఎండీ సజ్జనాంఎక్స్ వేదికగా ప్రయాణికులకు సూచించారు. 'ఎంబీజీఎస్ నుంచి బయలుదేరే బస్సులను హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి సంస్థ నడుపుతోంది. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపునకు వెళ్లే సర్వీసులు జేబీఎస్ నుంచి నడుస్తున్నాయి. వరంగల్, హనుమకొండ వైపునకు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి వెళ్తున్నాయి. సూర్యాపేట, నల్లగొండ, విజయవాడ వైపునకు బస్సులు ఎల్బీనగర్ నుంచి నడుస్తున్నాయి. మహబూబ్‌నగర్, కర్నూలు, బెంగళూరు వైపునకు వెళ్లే సర్వీసులు ఆరాంఘర్ నుంచి వెళ్తున్నాయి' అని వెల్లడించారు.పొరపాటున ఎంజీబీఎస్‌కు ఎవరైనా ప్రయాణికులు వచ్చినా వారిని తరలించేందుకు అవసరమైనన్నీ లోకల్ బస్సులు అందుబాటులో ఉంచామని తెలిపారు. వారిని ఆయా బోర్డింగ్ ప్రాంతాలకు లోకల్ బస్సుల్లో తరలించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వర్షాలు, వరద తగ్గుముఖం పట్టేవరకు ఎంజీబీఎస్‌కు ఎవరూ రావొద్దని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. ఎంబీజీఎస్ నుంచి నడిచే బస్సులను ఇతర ప్రాంతాల నుంచి తిప్పుతున్నామని, ఆయా మార్గాల ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 సంప్రదించాలని సూచించారు


## ప్రభుత్వ విప్‌తో పంచాయితీ.. సిరిసిల్ల కలెక్టర్‌పై వేటు



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో సిరిసిల్ల కలెక్టర్‌కు ఏర్పడిన వివాదం వేటు వరకు దారి తీసింది. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురు ఐఏఎస్ ఆఫీసర్లు బదిలీ కాగా, అందులో సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కూడా ఉన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో సిరిసిల్ల కలెక్టర్‌కు ఏర్పడిన వివాదం వేటు వరకు దారి తీసింది. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా ఆరుగురు ఐఏఎస్ ఆఫీసర్లు బదిలీ కాగా, అందులో సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కూడా ఉన్నారు. సందీప్ కుమార్ ఝాను టీఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ చేయగా, ఆయన స్థానంలో సిరిసిల్ల కలెక్టర్‌గా ఎం హరిత నియామకం అయ్యారు. వీరితో పాటు మొత్తం ఆరుగురు ఐఏఎస్‌లు బదిలీ కాగా, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వాణిజ్య పన్నుల కమిషనర్‌గా ఎం రఘునందన్ రావు బదిలీ అయ్యారు. రవాణా శాఖ కమిషనర్‌గా కూడా రఘునందన్ రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. వ్యవసాయ శాఖ కమిషనర్‌గా కే సురేంద్ర మోహన్, జీఏడీ ముఖ్య కార్యదర్శిగా రిజ్వీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా కే హరిత నియామకం అయ్యారు. టీఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శిగా సందీప్ కుమార్ ఝా బదిలీ అయ్యారు. రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా ఎం హరిత నియామకం అయ్యారు.

## వైసీపీ ఎమ్మెల్యేల దొంగచాటు సంతకాలకు ఏఐతో చెక్ పెడతాం

### విప్ మాధవి రెడ్డి



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా, కేవలం జీతభత్యాల కోసం దొంగచాటుగా వచ్చి సంతకాలు పెట్టి వెళ్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు సభకు రావడానికి మనసు రాని వారు, జీతాలు తీసుకోవడానికి మాత్రం రహస్య మార్గాలను ఎంచుకోవడం వారి నైతికతకు నిదర్శనమని ఆమె విమర్శించారు.అసెంబ్లీ ప్రాంగణంలో ఆమె మాట్లాడుతూ... సమావేశాలు ప్రారంభమైన నాటి నుంచి వైసీపీ సభ్యులు సభను బహిష్కరిస్తున్నారని, కానీ హాజరు పట్టికలో మాత్రం వారి సంతకాలు ఉంటున్నాయని ఆరోపించారు. తమ నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలన్న బాధ్యతను విస్మరించి, కేవలం దొంగచాటు సంతకాలపైనే శ్రద్ధ చూపుతున్నారని ఎద్దేవా చేశారు. ఇది ప్రజలను వంచించడమేనని ఆమె మండిపడ్డారు.ఇకపై ఇలాంటి దొంగచాటు వ్యవహారాలు సాగవని మాధవి రెడ్డి హెచ్చరించారు. సభలో సభ్యుల హాజరును పర్యవేక్షించేందుకు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కొత్త టెక్నాలజీ ద్వారా సభ్యులు సభలో ఎంతసేపు ఉన్నారనే విషయం కచ్చితంగా నమోదవుతుందని వివరించారు. సభకు రాకుండా సంతకాలు పెట్టి వెళ్లిన వారి జాబితా ఇప్పటికే తమ వద్ద ఉందని, వారిపై తగిన చర్యలు ఉంటాయని ఆమె స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి సభ్యుడిపైనా ఉందని ఆమె గుర్తుచేశారు.

# బాలకృష్ణ పుడింగి అనుకుంటున్నారు ఏం చూసుకుని మీకు ఇంత అహంభావం




అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు వినేందుకు సిగ్గుపడుతున్నామని మండలిలో విపక్ష నేత బొత్ససత్యనారాయణ అన్నారు. బాలయ్య అసెంబ్లీలో మామూలుగానే ఉన్నాడా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు వినేందుకు సిగ్గుపడుతున్నామని మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణఅన్నా రు.బాల య్యఅసెంబ్లీలోమామూలు గానేఉ న్నాడాఅనిప్రశ్నించారు .ప్రభుత్వ ంచేసినఒక్కకార్యక్ర మంలో అయినా భాగమయ్యాడా అని నిలదీశారు. మాజీ సీఎం వైఎస్ జగన్, టాలీవుడ్‌లోముఖ్యమైనహీరో చిరం జీవిని అవమానించడం సరికాదని మండిపడ్డారు.మమ్మల్ని ఎవరేం పీకుతారనిసభలోనారా లోకేశ్ అన్నారనిబొత్ససత్యనా రాయణగు ర్తుచేశారు. వాళ్ల వ్యవహార శైలి అలాగే ఉందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి అన్న గౌరవం లేదని.. సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తి, కేంద్ర మాజీ మంత్రి అన్న గౌరవం కూడా లేదని మండిపడ్డారు. బాలకృష్ణ పెద్ద పుడింగి అని అనుకుంటున్నారని.. ఏం చూసుకుని మీకు ఇంత అహంభావమని ప్రశ్నించారు. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటివరకు టీడీపీ నుంచి వివరణ రాలేదని అన్నారు. స్పీకర్ చాలా పెద్ద పెద్ద మాటలు మాట్లాడతాడని.. దీనిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఒక మాజీ ముఖ్యమంత్రి, చిత్ర పరిశ్రమకు చెందిన వ్యక్తిని అవమానిస్తే పట్టించుకోరా అని నిలదీశారు. కేవలం సభా సంప్రదాయాల గురించే మాట్లాడుతున్నామని తెలిపారు. చిరంజీవిని అవమానిస్తే జనసేన ఎందుకు స్పందించలేదనేది మాకు అనవసరం.. వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని స్పష్టం చేశారు.శాసన మండలి చైర్మన్ సీటులో దళితుడు కూర్చున్నాడని అవమానించాలని ప్రభుత్వ పెద్దలు చూస్తున్నారని బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. రాజ్యాంగంలో ప్రతి ఒక్కరికీ ప్రతిపాదించిన హక్కులు అందించాలని సూచించారు. శాసనసభ, మండలిని ఏ ప్రభుత్వం కూడా స్వప్రయోజనాల కోసం చూడలేదని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలోఉభయసభలను తమ జేబు సంస్థలుగా చూస్తున్నారని విమర్శించారు. మండలి సభ్యులకు రాజ్యాంగపరంగా వచ్చే హక్కులు ఇవ్వడం లేదని అన్నారు. మండలి చైర్మన్‌కు ప్రొటోకాల్ కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఇదే అంశంపై ప్రశ్నిస్తే సమాధానం లేదని తెలిపారు. అసెంబ్లీని రాజకీయంగా వాడుకోవడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. సభ్యులకు పెట్టిన క్రీడాపోటీల్లో కూడా చైర్మన్‌ను గౌరవించలేదని.. దీనికి ఎవరు బాధ్యులని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ప్రశ్నించారు. తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పేవరకు నిరసనలు కొనసాగుతాయని హెచ్చరించారు

# ఆ భూములు ఆదివాసీలకే అప్పగించాలి



ఏళ్లతరబడి ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములను వారికే అప్పగించాలని, వారిపై అటవీ శాఖ అధికారుల దాడులు, దౌర్జన్యాలను అరికట్టాలని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీల దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యభద్రాద్రి కలెక్టరేట్ ఎదుట 5వ రోజుకు చేరిన రామన్నగూడెం ఆదివాసీల దీక్షలుకొత్తగూడెం అర్బన్/ అశ్వారావుపేట రూరల్,సెప్టెంబర్ 26: ఏళ్లతరబడి ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములను వారికే అప్పగించాలని, వారిపై అటవీ శాఖ అధికారుల దాడులు,దౌర్జన్యాలనుఅరికట్టాలనిఇల్లెందమాజీఎమ్మెల్యే, సీపీ ఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాము సాగు చేసుకుంటున్న భూములు తమకే అప్పగించాలని కోరుతూ అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీలు భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక దీక్షలు శుక్రవారం ఐదో రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని గుమ్మడి నర్సయ్య, మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు కెచ్చల రంగారెడ్డిలు సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ 1981, 1986, 1990, 1996 సంవత్సరాల్లో అప్పటి ప్రభుత్వం 107 మంది రైతులకు పట్టాలు ఇచ్చిందని, ఆయా రైతులందరికీ రైతుబంధు, రైతుబీమావంటిపథకాలుకూ డాఅం దుతున్నాయన్నారు.అయినా అట వీశాఖ అధికా రులుఆదివాసీలు సాగు చేసుకుంటున్న పంటలను ధ్వంసం చేస్తూ..వారిపైదౌర్జన్యం చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఈ అంశంపై కలెక్టర్ దృష్టి సారించి వారికిన్యాయంచేయాలనికో రారు. లేదంటేఆదివాసీలతోకలిసి పోరా టాలను ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం, అమర్లపూడి రాము, జాటోతు కృష్ణ, గోకినపల్లి ప్రభాకర్, బానోతు ధర్మా, ఆదివాసీ రైతులు పాల్గొన్నారు. అలాగే శిబిరాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు సందర్శించి, ఆదివాసీలకు సంఘీభావం తెలిపారు. సమస్యను పరిష్కరించే వరకూ తమ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి రవి మాదిగ తెలిపారు

# రియల్టీ పతనం.. మెట్రోకు శరాఘాతం



న్నెన్నో ఆశలతో మరెన్నో ప్రణాళికలతో అంతకుమించిన ఆర్థికపరమైన అంచనాతో వచ్చిన ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ క్షేత్రస్థాయిలో నిలవేలకపోయింది. ఎన్నెన్నో ఆశలతో మరెన్నో ప్రణాళికలతో అంతకుమించిన ఆర్థికపరమైన అంచనాతో వచ్చిన ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ క్షేత్రస్థాయిలో నిలవేలకపోయింది. నిర్మాణ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఆ సంస్థకు మార్కెట్ ప్రతికూలతలు శరాఘాతంలా పరిణమించాయి. ఒప్పంద సమయంలో అంచనాలలో కనిపించిన ఆదాయం.. తీరా కార్యరూపంలోకి వచ్చే సరికి ఆవిరైపోయింది. దీంతో అప్పుల కూపంలో కూరుకుపోయిన ఆ సంస్థకు మెట్రో నుంచి వైదొలగడమే ఉత్తమం అనిపించింది. గత రెండేండ్లుగా నగరంలో నేలకు జారిన రియల్టీతోపాటు, కాంగ్రెస్ విధ్వంసకరమైన విధానాలు కూడా భవిష్యత్తుపై ఆశలు లేకుండా చేశాయి. 55 శాతం రెవెన్యూ దేవుడెరుగు కనీసం ఉన్న నష్టాలను తగ్గించుకుంటే చాలనే పక్కా వ్యాపార ధోరణితో మెట్రోకు ఎల్ అండ్ టీ గుడ్ బై చెప్పింది.నగరంలో మెట్రో నిర్మాణంతోపాటు, 300 ఎకరాల రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్‌తో 55 శాతం రెవెన్యూ సొంతం చేసుకునే అంచనాలతో ఎల్ అండ్ టీ సంస్థ అడుగుపెట్టింది. 67 కిలోమీటర్ల తొలి దశ నిర్మాణంలో ఏర్పడిన జాప్యం.. 20 శాతం అదనంగా పెరిగిన నిర్మాణ వ్యయం కూడా సంస్థకు ప్రతికూలమైంది. ఒకసారి ప్రాజెక్టు మొదలైతే.. టికెట్ల రూపంలో వచ్చే ఆదాయంతోపాటు, లీజు, పార్కింగ్, ప్రకటనల రూపంలో వచ్చే ఆదాయం అప్పులను కరిగిస్తుందని అంచనా వేసింది. కానీ అంచనాలు తలకిందులై మోయలేనంత ఆర్థిక భారం మీదపడింది. 2017లో తొలిదశ మెట్రో అందుబాటులోకి వచ్చిన ఏడాది నుంచి రియాల్టీపై ఆశలతోనే ఇన్నాళ్లు మెట్రో నిర్వాహణ చేసినా%ౌ% ఏటా పెరుగుతున్న అప్పులు సంస్థను ఆర్థికంగా నిలవలేని స్థితికి నెట్టివేశాయి. ఇలా నగరంలో మెట్రో నిర్మాణంతో మాల్స్, మల్టీప్లెక్స్, వాణిజ్య సముదాయాల కార్యకలాపాలతో వచ్చే ఆదాయంపై పెట్టుకున్న అంచనాలన్నీ తలకిందులయ్యాయి.అంచనాలకు చేరని ప్రణాళికలు..నిజానికి ఒప్పందం చేసుకునే సమయంలో రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ ద్వారా ఆదాయం 55 శాతం వస్తుందని అంచనా వేసినా%ౌ% క్షేత్రస్థాయిలో ఆ దరిదాపుల్లోకి కూడా ఎల్ అండ్ టీ చేరలేదు. ఇప్పటికీ ఆ సంస్థ నిర్మించిన మెట్రోస్టేషన్లలో 20-30శాతం మేర కమర్షియల్ స్పేస్ ఖాళీగానే ఉంది. కనీసం అవి నిండినా సంస్థకు ఆదాయం సమకూరేది. తొలి నాళ్లలో మెట్రో మార్గాలన్నింటా.. ప్రధాన రియల్ ఎస్టేట్ కేంద్రాలలో అద్దెల పెరుగుదల, ప్రాపర్టీ విలువను ప్రభావితం చేసినా.. దీర్ఘకాలం పాటు కొనసాగలేదు. దీనికితోడు శరవేగంగా విస్తరిస్తున్న శివారు ప్రాంతాలకు అనువుగా మెట్రో ఉంటుందనీ, దీంతో అక్కడి నుంచి కోర్ సిటీకి భారీగా రాకపోకలు పెరుగుతాయని భావించారు. కానీ దానికి వ్యతిరేకంగా శివారు ప్రాంతాల్లోనే విస్తృతంగా అందుబాటులోకి వచ్చిన మాల్స్, మల్టీప్లెక్స్‌లతోపాటు, కమర్షియల్ భవనాలు మెట్రో ప్రాజెక్టులకు ఆదరణ లేకుండా చేశాయి.దీంతో కేవలం మెట్రో టికెట్లు, ప్రకటనల రూపంలో వచ్చే ఆదాయంతోనే ఇన్నాళ్లు నెట్టుకొచ్చిన ఎల్ అండ్ టీకి.. కాంగ్రెస్ పాలనలో ప్రోత్సాహం కరువైంది. కనీసం ఆ సంస్థ ఎదుర్కొంటున్న అప్పుల భారాన్ని అధిగమించేలా ప్రభుత్వం సహకారం అందించకపోవడంతో.. ఇక దీర్ఘకాలం అప్పులను మోయడం కంటే వదులుకోవడమే ఉత్తమమని భావించింది. రియల్ ఎస్టేట్ రంగానికి సిటీలో ఏమాత్రం ఆశాజనకంగా లేకపోవడంతో, ఆశలు నీరు గారి ప్రత్యామ్నాయ మార్గాలవైపు ల్ అండ్ టీ చూసుకోవాల్సిన దుస్థితి వచ్చింది. గడిచిన ఏడాది కాలంలో నగరంలో విస్తృతంగా పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి కాంగ్రెస్ సర్కారు తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకం కూడా సంస్థ ఆదాయానికి 20శాతం గండికొట్టింది.భరోసానిచ్చిన బీఆర్‌ఎస్..నగరంలో మెట్రో ప్రయాణికులరద్దీపెరగకపోవడంతోపాటు,రియల్ఎస్టేట్ డెవల ప్‌మెంట్ రెవెన్యూ రికవరీలో వెనుకబడింది. దీంతో పెరుగుతున్న భా రంపై స్పష్టమైన అవగాహనతో ఎల్ అండ్ టీ సంస్థకు అప్పటి బీఆర్‌ఎస్ సర్కారు భరోసానిచ్చింది. అందులో భాగంగానే నగరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనివ్వడంతోపాటు, మెట్రో మార్గాలను ప్రధాన రియల్ ఎస్టేట్ కేంద్రాలుగా మార్చేలా తోడ్పాటునందించింది. ఈ క్రమంలో మెట్రోకు ఉన్న కీలకమైన ప్రాంతాలలో లీజు వ్యవహారాలకు సహకరించిన రాష్ట్ర సర్కారు ఐటీ కారిడార్‌లో 15 ఎకరాల మెట్రో భూమిని రూ.1015 కోట్లకు లీజుకివ్వడంలో ముఖ్యభూమికను పోషించింది. ఈ ఒప్పందం దేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ ఒప్పందంగా నిలవగా.. బీఆర్‌ఎస్ సర్కారు చూపిన చొరవతో ఎల్ అండ్ టీ రెవెన్యూపై పెట్టుకున్న ఆశలు చిగురించాయి.ఇక నగరంలోని ప్రధాన మెట్రో స్టేషన్లను అదేతరహాలో డెవలప్ చేసి, వాక్ టూ వర్క్ ప్రాతిపదికన స్టేషన్ల ప్రాంగణంలో అందుబాటులో ఉన్న కమర్షియల్ స్పేస్‌ను లీజు ప్రతిపాదికతన అప్పగించేందుకు కేసీఆర్ సర్కారు ప్రోత్సహించింది. కానీ ఆర్థికంగా ఎదుగుతున్న మెట్రోకు కరోనా రూపంలో మరో ఇబ్బంది ఎదురైంది. అప్పటికే నష్టాల్లో ఉన్న సంస్థను ఆర్థికంగా మరింత దిగజారేలా చేసింది. ఆ తర్వాత ప్రభుత్వ సహకారంతో మెట్రో ప్రయాణికుల ర ద్దీ పెరిగినా, 55 శాతం రావాల్సిన రి యల్ ఎస్టేట్ ఆదాయంలో పెద్దగా మా ర్పు కనిపించలేదు. భూములను వదులకోవడం కంటే.. లీజు ప్రాతిపదికన డె వలప్ చేయడమే ఉత్తమమని భావించి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.కుప్పకూలిన రియల్టీ%కాంగ్రెస్ 22 నెలల పాలనలో రియల్ ఎస్టేట్ నేలకు జారిపడింది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌తో నగరంలో అమ్మకాలు నిలిచిపోయాయి. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు, సీఎం రేవంత్‌రెడ్డి విధ్వంసకరమైన పాలన విధానాలు సిటీ రియల్టీని అంధకారంలోకి నెట్టేశాయి. చెరువుల సంరక్షణ పేరిట హైడ్రా కూల్చివేతలు, అనుమతుల పేరిట అక్రమ వసూళ్లు నగరానికి ప్రధాన ఆదాయ వనరుగా నిలిచిన రియల్ ఎస్టేట్‌లో పరిస్థితులు మరింత ఆందోళనకరంగా మారాయి. ఇక నగరంలో మాల్స్ అండ్ మల్టీప్లెక్సుల్లో ఆక్యుపెన్సీ లేక వెలవెలబోయాయి. కనీసం కమర్షియల్ స్పేస్‌లో లీజింగ్ క్రయవిక్రయాలు కూడా నెమ్మదించాయి. ఇవన్నీ కూడా నగరంలో రియల్ ఎస్టేట్ రంగానికి ప్రతికూలమైతే విస్తృతమైన ల్యాండ్ బ్యాంక్ కలిగిన మెట్రోకు మరింత భారంగా మారాయి. దీంతో నగరంలో చేతి నిండా కమర్షియల్ స్పేస్‌ను కలిగి ఉన్నా.. ఆదరణ లేకపోవడంతో సిటీ రియల్టీపై పెట్టుకున్న ఆశలు సన్నగిల్లాయి. కాంగ్రెస్ విధివిధానాలు కూడా నగరంతోపాటు, మెట్రో నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ పెట్టుకున్న రియల్ ఎస్టేట్ ఆశలకు గండికొట్టేలా మారాయి

# సర్కారు తప్పిదంతోనే మెట్రో భారం..!



లోపభూయిష్టంగా మెట్రో విస్తరణ ప్రాజెక్టు డీపీఆర్ నగరంలో ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు మెట్రో రైలు ఉంది. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు.. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు ప్రభుత్వం మెట్రోను విస్తరించాలనుకుంటున్నది. నగరంలో ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు మెట్రో రైలు ఉంది. ఎల్బీనగర్ నుంచి పొందుపరచలేదా? వాస్తవమేదైనా సర్కారు తప్పిదం తెలంగాణ ప్రజలపై రూ.15వేల కోట్ల మెట్రో భారం మోపింది. 'ప్రభుత్వంలో ఉన్నవాళ్లం! ఎల్‌అండ్‌టీని మనం అడిగేదేముంది!' అన్న తరహాలో కాంగ్రెస్ సర్కారు దుందుడుకు చర్య 20 ఏండ్ల పాటు అనవసరపు మెట్రో నిర్వహణ బాధ్యత ప్రభుత్వ భుజాలపై వేసింది.ఎల్‌అండ్‌టీని పరిగణించని ప్రభుత్వంహైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ (ఏ) కింద వివిధ మార్గాల్లో 76.4 కిలోమీటర్ల విస్తరణ ప్రాజెక్టుల్ని రూ.24,269 కోట్లతో చేపట్టేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం డీపీఆర్ తయారు చేసింది. దీంతోపాటు రెండో దశ (బీ) కింద పలు మార్గాల్లో మరో 86.1 కిలోమీటర్ల విస్తరణ ప్రాజెక్టును రూ.19,579 కోట్లతో చేపడతామని డీపీఆర్‌లో పొందుపరిచింది. అంటే ఇప్పుడున్న 69 కిలోమీటర్ల మొదటి దశకు అదనంగా మరో 162.5 కిలోమీటర్ల విస్తరణను రూ.43,848 కోట్లతో చేపట్టాలని అనుకుంది. అలాంటప్పుడు డీపీఆర్ తయారు చేసే సమయంలోనే మొదటి దశ మెట్రో నడుపుతున్న ఎల్‌అండ్‌టీని పరిగణలోనికి తీసుకొని, వారితో మాట్లాడాలి. ఏ ప్రభుత్వమైనా భవిష్యత్తులో సాంకేతికంగా ఇబ్బందులు రాకుండా ఉండేందుకు చేపట్టే ముందుచూపు చర్య ఇది. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు ఎల్‌అండ్‌టీని తమ దరిదాపుల్లోకి కూడా రానీయలేదని స్పష్టమవుతున్నది.ఎందుకంటే.. గతంలో హైదరాబాద్ మెట్రో ఎండీ, ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారుగా ఉన్న ఎన్వీఎస్ రెడ్డి ఒక సందర్భంలో మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. మొదటి దశతో విస్తరణ ప్రాజెక్టుల అనుసంధానంలో ఎల్‌అండ్‌టీతో ఎలాంటి సమస్య లేదు అని స్పష్టం చేశారు. కానీ ఎల్‌అండ్‌టీ కేంద్రానికి లేఖ రాస్తూ మెట్రో విస్తరణ ప్రాజెక్టులో మేం భాగస్వాములం కాలేం, పైగా మొదటి దశను కూడా ప్రభుత్వాలే తీసుకోండి అని బాంబు పేల్చే వరకు అసలు విషయం బయటికి రాలేదు. మరి.. మెట్రో ఎండీగా 15 ఏండ్ల పాటు ఎల్‌అండ్‌టీతో టచ్‌లో ఉన్న ఎన్వీఎస్ రెడ్డి సమస్య లేదని చెప్పిన చాలాకాలం తర్వాత ఆ కంపెనీ మాత్రం సమస్య ఉందని కేంద్రానికి లేఖ రాయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంటే ఆదిలో ఎల్‌అండ్‌టీ సుముఖంగానే ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పిలిచి మాట్లాడకపోవడం, ఏకపక్షంగా మెట్రో విస్తరణ ప్రాజెక్టులపై ముందుకుపోతుండటంతో ఆ కంపెనీ గుడ్‌బై చెప్పాలనే సంచలనం నిర్ణయం తీసుకుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
శుక్రవారం 26 - 09 - 2025

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

**కొబ్బరి నీరు..**

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

**చెరకు రసం..**

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

**పోషకాల్లో ఏది బెస్ట్..?**

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

**ఎవరికి ఏది సరిపోతుంది?**

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు







అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫాన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.

**1 / 5**

ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.

**2 / 5**

నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు నులువుగా విచ్చిన్నం అవుతుంది.
అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు.
అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది.
నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.

**3 / 5**

